


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నిజామాబాద్ కామారెడ్డి

శుక్రవారం 21 మార్చి 2025 6 పేజీలు




## వేసవి కాలంలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా

# ముందస్తు ఏర్పాట్లు చేయాలి

### - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ప్రజలకు ఈ వేసవిలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కామారెడ్డి శాసన సభ్యులతో కలిసి కామా రెడ్డి శాసన సభ నియోజక వర్గంలో త్రాగునీటి సమ స్య లు, ప్రత్యామ్నాయ ఏర్పాట్ల పై పంచాయతీ కార్యద`ర్శు లు, ఎంపీఓ, ఎంపీడీఓ, డివిజనల్ పంచాయతీ అధికా రులతో సమావేశం నిర్వహించారు. ఈ సంద`ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నియోజక వర్గంలో 48 గ్రామా లలో 53.36 లక్షల రూపాయల నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. అట్టి నిధులతో ఆయా గ్రామాలలో పనులు చేపట్టి యుద్ధప్రాతిపదికన పనులు పూర్తిచేసి త్రాగునీటి సౌకర్యాలు కల్పించాలని అన్నారు. మున్సిపల్ పరిధిలో ఇప్పటికే 5 కొత్త ట్యాంక`ర్లు కొనుగోలు చేస్తున్నామని, పాతవి 3 ట్యాంకర్ల తో నీటిని సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. అవసరమైన పక్షం లో మరో 4 ట్యాంకర్లు కొనుగోళ్లు చేపడతామని తెలి పారు. గ్రామాల్లో ఏమైనా సమస్యలు వస్తే గ్రామ పంచా యతీ నిధుల నుండి పనులు చేపట్టాలని, అవసరమైతే ఇతర నిధులు సమకూరుస్తామని తెలిపారు. ఇకముందు త్రాగునీటి ఇబ్బందులు ఏర్పడినవి అవసరమైన పనులకు ప్రతిపాదనలు సమర్పించాలని మిషన్ భగీరథ ఈఈ, జిల్లా పంచాయతీ (మిగతా 2లో)





## అభివృద్ధి పనులను

# వేగవంతంగా పూర్తి చేయాలి

### - ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

### - అర్బన్ ఎమ్మెల్యే, కలెక్టర్ తో కలిసి అమృత్ 2.0 పనుల ప్రగతిపై సమీక్ష

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ప్రజలకు మౌలిక సదుపాయాలు మెరుగుపరిచేందుకు వీలుగా ఆయా పథకాల కింద నగర పాలక సంస్థ పరిధిలో చేపట్టిన పనులను వేగవంతంగా పూర్తి చేయించాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ అధికారులకు సూచించారు. గురువారం ఆయన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో అర్బన్ శాసనసభ్యులు ధన్పాల్ సూర్యనారాయణ, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతులతో కలిసి అమృత్ 2.0 పథకం పనుల ప్రగతిపై సంబంధిత శాఖల అధికారులతో ఆయన సమీక్ష జరిపారు. సుమారు 400 కోట్ల రూపాయల విలువ గల పనులకు గత జనవరి నెలలో జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి షబ్బీర్ అలీ ఇతర ప్రజాప్రతినిధులు శంకుస్థాపనలు చేసిన విషయం విధితమే. ప్రస్తుతం ఆ పనులు ఏ దశలో కొనసాగుతున్నాయి అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. నిధుల కొరత ఎంతమాత్రం లేదని, పనులను నాణ్యతతో సకాలంలో పూర్తి చేయించేందుకు అధికారులు అంకితభావంతో కృషి చేయాలని హితవు పలికారు. ముఖ్యంగా ప్రస్తుత వేసవి సీజన్లో నగరంలో ఇంటింటికి రక్షిత మంచినీరు సరఫరా అయ్యేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలన్నారు. రోడ్లు, ఇతర పెండింగ్ పనులను పూర్తి (మిగతా 2లో)

## పెట్రోలింగ్ నిర్వహిస్తున్న

# కానిస్టేబుళ్ళ పై దూసుకెళ్లిన కారు

### - ఇద్దరిలో ఒకరు మృతి.. ఒకరికి గాయాలు..

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా గాంధారి మండలంలో అర్ధరాత్రి డ్యూటీ లో పెట్రోల్ నిర్వహిస్తున్న కానిస్టేబుల్ పై కారుతో అతివేగంగా వచ్చి కారుతో ఢీ కొట్టాడు వెంటనే అక్కడికక్కడే కానిస్టేబుల్ రవికుమార్ మృతి చెందాడు మరో కానిస్టేబుల్ కారు ఢీకొట్టడంతో సుభాష్ తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి వీరిని తరలించారు. కానిస్టేబుల్ రవికుమార్ మరణించిన వార్త విన్న కుటుంబ సభ్యులు రోదనాలతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కానిస్టేబుల్ రవి కుమార్ ముగ్గురు పిల్లలు భార్య ఉన్నట్లు (మిగతా 2లో)



## పదవ తరగతి పరీక్షలకు

# అన్ని ఏర్పాట్లు పూర్తి

### - నేటి నుంచి పరిక్షలు ప్రారంభం

**సూర్య, నాగిరెడ్డిపేట్**

నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలో శుక్రవారం నుంచి ప్రారంభమయ్యే పదవ తరగతి పరీక్షల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు మండల విద్యాశాఖ అధికారి భాస్కర్ రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలో రెండు పరీక్షా కేంద్రాలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో, జిల్లా పరిషత్ హై స్కూల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఈ రెండు పరీక్ష కేంద్రాలలో 380 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్టు ఆయన తెలిపారు. మోడల్ స్కూల్ పరీక్ష కేంద్రంలో 169 మంది పరీక్షలు రాయనుండగా ఎగ్జామ్స్ చీఫ్ సూపరింటెండెంట్ గా సముద్రాల వెంకటేశం, డిపార్ట్ మెంట్ అధికారిగా శివ నరసింహారావు, జిల్లా పరిషత్ హైస్కూల్ పరీక్ష కేంద్రంలో 211 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు చీఫ్ సుపరింటెండెంట్ గా రమేష్ , డిపార్ట్ మెంట్ అధికారిగా మహేందర్ రెడ్డి లను నియమించినట్టు ఆయన తెలిపారు. మండలంలో పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించడానికి అన్ని చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు.





## మహిళల సంక్షేమానికి

# పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం..!

### - మహిళా కాంగ్రెస్ కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు..!

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని మహిళలతో గురువారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు ఆత్మీయ సమావేశానికి ఎమ్మెల్యే మదన్మోహన్ రావు ముఖ్యఅతిథిగా హాజరై మహిళల, గురించి వివరించారు, మహిళ కాంగ్రెస్ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల సంక్షేమ పథకాలను అందిస్తుందని. తెలంగాణ ప్రభుత్వం మహిళల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ, పలు పథకాలను అమలు చేస్తోంది అని అన్నారు.మహా లక్ష్మీ పథకం ద్వారా తెలంగాణలోని అన్ని వయసుల మహిళలు, బాలికలు, ట్రాన్స్జెండర్లకు టీఎస్ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించబడిందనీఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలను వ్యాపార, పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడం లక్ష్యంగా, 63 లక్షల మంది మహిళలకు ఆర్థిక సహాయం అందించబడుతుంది, స్వయం సహాయక సంఘాల సభ్యులకు రుణాలు, బీమా సౌకర్యాలు కూడా అందించబడతాయి అని అన్నారు. ఈ పథకాలు మహిళాల సంక్షేమానికి , సాధికారికతకు, తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న కృషిని ప్రతిబింబిస్తున్నాయి. మదన్ మోహన్ గ్రామీణ ప్రాంతాల్లో మహిళలను బలోపేతం చేయడంపై దృష్టి సారించాలని(మిగతా 2లో)

# వేసవి కాలంలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలి

(మొదటి పేజి తరువాయి)

అధికారులను ఆదేశించారు. నిజామాబాద్ నుండి కామారెడ్డి వరకు డి. ఐ. కొత్త పైప్ లైన్ పనులను వేగవంతం చేయాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. ఎంపీడీఓ లు, మండల పరిషత్ అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి నీటి సమస్యలు రాకుండా చూడాలని తెలిపారు. గ్రామాల్లో ఉపాధి హామీ పథకం క్రింద మంజూరు చేసిన సి.సి. రోడ్ల పనులు మార్చి నెల లోగా పూర్తిచేయాలని అన్నారు. కామారెడ్డి శాసన సభ్యులు కాటిపెల్లి వెంకట రమణా రెడ్డి మాట్లాడుతూ, ప్రజలకు నీళ్ళ సమస్యలు కోసం రొడ్డెక్కకుండ చూడాల్సిన బాధ్యత పంచాయతీ కార్యదర్శుల పై ఉందని, క్షేత్ర స్థాయిలో పర్యటించి ముందస్తు ప్రణాళికలతో నీటి సరఫరా అయ్యే విధంగా స్థానిక, ఉన్నతాధికారు లకు సమాచారం అందించి సమస్యను పరిష్కరించాలని తెలిపారు. అవసరమైన ప్రతిపాదనలు స్థానిక అవసరాలను బట్టి స్పష్టంగా ఒకే ఫార్మాట్ లో సిద్ధం చేయాలనీ సూచించారు. వచ్చే జూన్ మాసం వరకు నీటి సమస్యలు రాకుండా చూడాలని పేర్కొన్నారు. పంచాయతీ కార్యదర్శులకు ప్రతీ నీటి వసతులపై అవగాహన ఉండాలని తెలిపారు. అంతిమంగా ప్రజలకు అవసరమయ్యే త్రాగునీటి సమస్యలు రాకుండా చూడాల్సిన బాధ్యత పంచాయతీ కార్యదర్శుల పై ఉందని అన్నారు. ఇప్పటికే గ్రామాల్లో ఉన్న ట్యాంకర్లు అందుబాటులోకి తీసుకురావాలని, ఏమైనా మరమ్మత్తులు ఇంటే చేయించాలని సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, మిషన్ భగీరథ ఈఈ రమేష్, జిల్లా పంచాయతీ అధికారి మురళీ, కామారెడ్డి మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి, ఎంపీడీఓ లు, డివిజనల్ పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

**- కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ..**



ప్రజలకు నీళ్ల సమస్యల కోసం రెండు రెడ్డెక్కకుండా చూడాల్సిన బాధ్యత పంచాయతీ కార్యదర్శులపై ఉందని క్షేత్రస్థాయిలో పర్యటించి ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు ప్రత్యేక ప్రణాళికలతో నీది సరఫరా ఏ విధంగా స్థానిక మరియు ఉన్నతాధికారులు సమాచారం అందించిన సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆయన సూచించారు అవసరమైన ప్రతిపాదనలు స్థానిక అవసరాలను బట్టి స్పష్టంగా సిద్ధం చేయాలన్నారు వచ్చే జూన్ మాసం వరకు నీటి సమస్య రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు.

## పెట్రోలింగ్ నిర్వహిస్తున్న కానిస్టేబుళ్ళపై దూసుకెళ్లిన కారు

(మొదటి పేజి తరువాయి)



తెలిపారు. అనంతరము కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి పోస్టుమార్టం అనంతరం భార్య బంధువులు కుటుంబ సభ్యులు రోదనలతో ఉండిపోయారు. సమాచారం జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర చనిపోయిన మృతదేగానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. చనిపోయిన రవి కుమార్ కానిస్టేబుల్ కుటుంబానికి జిల్లా ఎస్పీ కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఆయనతోపాటు ఎస్సైలు సీఐలు డిఎస్పీ లు పోలీసు బృందం ఉన్నారు. అధికార లాంఛనాలతో అంత్య క్రియలు నిర్వహించారు. అనంతరము కార్ డ్రైవింగ్ చేస్తున్న అతనిని అదుపులో తీసుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు గాంధారి ఎస్సై తెలిపారు.




## బీజేపీ చేస్తున్న ఆరోపణలు అవస్తవం

**- నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపాతి రెడ్డి.**

**సూర్య మోపాల్**

నిజామాబాద్ రూరల్ నియోజక వర్గంలో ఇటుక బట్టిల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నట్లు బీజేపీ నేతలుచేస్తున్న ఆరోపణలు అవస్తవమని రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి కొట్టి పారెశారు. తన రాజకీయ ఎదుగుదలను ఓర్వలేక నే ప్రతి పక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని అన్నారు.. జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ, ప్రాణహిత చేవెళ్ల 21వ ప్యాకేజి పనుల్లో డిజైన్ మార్పు ఉండదని అన్నారు. పాత డిజైన్ ప్రకారమె లిఫ్ట్ పనులు జరుగుతాయని అన్నారు. మంచిప్ప చేరువు కట్ట ఒక మీటర్ ఎత్తు పెంచే అవకాశం ఉందని దాని ద్వారా సమీప గ్రామాల భవిష్యత్తును పరిగణ లోకి తీసుకోని పనులు చేస్తారని అన్నారు. ఎత్తు పెంపు వల్ల గ్రామాలకు ఇలాంటి నష్టం ఉండదు అని తెలిపారు. ప్రాణహిత, చేవెళ్ల, ప్యాకేజి పనుల కోసం రూ. 6వందల కోట్లతో పనుల కోసం ప్రతి పాదనలు పంపామని త్వరలోనే నిధులు వస్తాయని అన్నారు. తెలంగాణ యూనివార్సిటీ మార్చబొమని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ జనరంజికమని ప్రసంశించారు.సీఎం, రేవంత్ రెడ్డి,పాలన సబ్బండా వర్గాలకు ఆమోదయోగ్య పాలన అందిస్తున్నారని చేప్పారు.ఈ విలేకరుల సమావేశంలోమార్కెట్ కమిటీ ఛైర్మెన్ ముప్ప గంగారెడ్డి,శేఖర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ స్థలాన్ని పరిశీలించిన ఆర్డిఓ రాజేందర్ కుమార్.

**సూర్య- నవీపేట్:**



మండల కేంద్రంలో గల కూరగాయల, మేకల సంతకు సంబంధించిన స్థలాన్ని ఆర్డిఓ రాజేందర్ కుమార్ గురువారం పరిశీలించారు. తెలంగాణ రాష్ట్రంలోని అతి పెద్ద సంతగా పేరుందిన మండల కేంద్రంలో ప్రతి శనివారం నిర్వహించే మేకల సంత వల్ల ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. ప్రతి శనివారం ప్రజలు, వాహనదారులు, వ్యాపారులు, విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ సమస్యలకు ప్రధాన కారణం మార్కెట్ స్థలం కబ్జాలకు గురి కావడమే. కబ్జాకు గురైన మార్కెట్ స్థలాన్ని ఆర్డిఓ రవికుమార్ పరిశీలించి పంచాయతీ కార్యదర్శి రవీంద్ర నాయక్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు తాహసిల్దార్ కార్యాలయంలో రికార్డులను పరిశీలించి కోస్లి గ్రామంలో కోర్టు కేసు కు సంబంధించి వివాదంలో ఉన్న భూమిని సిఐ శ్రీనివాస్, ఎస్ఐ వినయ్ కుమార్ లతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో పట్టణ బిజెపి అధ్యక్షుడి మృతి

**సూర్య- బిక్కనూర్**



అనారోగ్యంతో పట్టణ బిజెపి అధ్యక్షుడు గెరిగంటి నర్సింలు (44) మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. గత కొంతకాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న నర్సింలు ఇటీవల జారి పడటంతో తలకు బలమైన గాయాలు కాగా, ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం తెల్లవారుజామున మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. నర్సింలు మృతి పట్ల భారతీయ జనతా పార్టీ నాయకులతోపాటు అఖిలపక్ష నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. పట్టణంలో బిజెపి పార్టీని బలోపేతం చేసేందుకు ఎంతగానో కృషి చేసిన నర్సింలు కుటుంబ సభ్యులను స్థానిక ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

## రాజంపేట నూతన ఎమ్మార్వోగా సతీశ్ రెడ్డి..

**సూర్య రాజంపేట**



రాజంపేట మండల నూతన ఎమ్మార్వోగా సతీశ్ రెడ్డి బాధ్య తలు స్వీకరించారు. గాంధారి తహశీల్దార్గా పని చేస్తున్న ఆయన రాజంపేటకు బదిలీ అయ్యారు. రాజంపేట ఎమ్మార్వోగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రెవెన్యూకు సంబంధించి సమస్యల గురించి దళారులను ఆశ్రయించవద్దని, నేరుగా తనను సంప్రదించాలని ఆయన సూచించారు. అనంతరం రాజంపేట రెవిన్యూ అధికారులు పుష్పగుచ్ఛం అందజేశారు.. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎమ్మార్వో ఆర్ఐ తదితరులు పాల్గొన్నారు..

## రాజీవ్ యువ వికాసం ద్వారా లక్షలాది యువతకు ఉపాధి

**సూర్య- బిక్కనూర్**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా లక్షలాది మంది నిరుద్యోగులకు ఉపాధి లభిస్తుందని, టీపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి చెప్పారు.రాజీవ్ యువ వికాసం పథకం ప్రారంభం సందర్భంగా గురువారం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్ ఆధ్వర్యంలో స్థానిక సినిమా టాకీస్ చౌరస్తా వద్ద నిర్వహించిన సంబురాల్ల కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం స్కీం కింద నిరుద్యోగ బీసీ, ఎస్సీ,ఎస్టీ, మైనారిటీ యువతకు స్వయం ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో ఆర్థిక సహాయం చేసేందుకు ముందుకు వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో వారి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయల సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు అందే దయాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బల్యాల సుదర్శన్, మాజీ వైస్ ఎంపీపీ తాటిపాముల లింబాద్రి, సీనియర్ నాయకుడు మోహన్ రెడ్డి,జీవన్ యూత్ కాంగ్రెస్ నాయకులు కర్నాల శ్రీను, ద్యాగల కిరణ్,బాబు,రాకేష్ రెడ్డి,చైతన్య,కర్నాల వినయ్,ప్రేమ్,భరత్ రెడ్డి లోకేష్,శేఖర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం..!

(మొదటి పేజి తరువాయి)

సూచించారు. ఈ సమావేశం ద్వారా మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో ముందడుగు వేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్ ర్పన్ రజిత రెడ్డి, నాగిరెడ్డి పెట్, లింగంపెట్, ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాల్లు, మండల మహిళా అధ్యక్షురాల్లు, గ్రామ మహిళా కమిటి నాయకురాల్లు, పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

(మొదటి పేజి తరువాయి)

చేయించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. సుదీర్ఘ కాలం నుండి పెండింగ్ లో ఉన్న నిజామాబాద్ మాస్టర్ ప్లాన్ గురించి కూడా ఉన్నతాధిక ారులతో ఇటీవలే చర్చించామని అన్నారు. మాస్టర్ ప్లాన్ అమలు జరిగితే నిజామాబాద్ నగరం మరింత వేగంగా అభివృద్ధి చెందేందుకు ఆస్కారం ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వ అభిమతానికి అనుగ ుణంగా అధికారులు ప్రజోపయోగ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఇతర మున్సిపాలిటీలతో పోలిస్తే నిజాంబాద్ నగరపాలక సంస్థ పనితీరు కలెక్టర్ పర్యవేక్షణలో ఎంతో బాగుందని షబ్బీర్ అలీ ప్రశంసించారు ప్రస్తుత రంజాన్ మాసంలో ఎలాంటి ఫిర్యాదులకు తాగు లేకుండా శానిటేషన్ పండ్లను జరిపిస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో నుడా ఛైర్మన్ కేశ వేణు, మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, పబ్లిక్ హెల్త్, మిషన్ భగీరథ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

**కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ**

అనంతరం ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ నిజామాబాద్ సౌత్, నార్త్ మండలాల లబ్ధిదారులకు జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. మొత్తం 565 మందికి రూ. 5.65 కోట్ల పైచిలుకు విలువ చేసే చెక్కులను అందజేశారు.

## వేసవిలో తొలకరి చిరుజల్లు

**సూర్య రెంజల్**

మండల కేంద్రంలో గురువారం సాయంత్రం సమయంలో వేసవికాలంలో తొలకరి చిరుజల్లుతో వర్షం కురిసింది. కామ దహనం (హొలీ ) పండుగ తర్వాత వారం నుండి నెల రోజులలోపు వర్షం కురిసి కామ దహన నిర్వహించిన (బూడిద)ని తడపడం ప్రకృతి యొక్క సృష్టి ధర్మం అని, తరతరాలుగా ఆచారం జరుగుతుందని పెద్దలు తెలిపారు. వేసవికాలంలో తొలకరి చిరుజల్లులు కురవడంతో వేసవి తాపం నుండి ప్రజలకు కాస్త ఊరటపడి చల్లబడ్డారు.



# ట్రాఫిక్ సిబ్బందికి కంటి అద్దాలు, వాటర్ బాటిల్స్ ప్రధానం చేసిన పోలీస్ కమీషనర్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

నిజామాబాద్ జిల్లాలో ట్రాఫిక్ సిబ్బందికి ప్రతీదినం మండుటెండలో ఎండ తీవ్రతను తట్టుకొని విధులు నిర్వహిస్తూనారన్నా ఉద్దేశ్యంతో వారి "లికంటికి చలువ దనమును ఇచ్చే కంటి అద్దాలను " మరియు " కూలింగ్ స్టోరేజీ వాటర్ బాటిల్స్లి ను రవీంద్ర ఫార్మసి మెడికల్ ఏజన్సీ వారి సౌజన్యంతో పోలీస్ క్యాంపు కార్యాలయంలో లినిజామాబాద్ పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్య, ఐ.పి.యస్లి., చేతుల మీదుగా సిబ్బందికి ప్రధానం చేయడం జరిగింది.



ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ అతినీలోహిత కిరణాల వలన జబ్బు లువచ్చి అనారోగ్యానికి గురి అవుతున్న సందర్భంగా ఇట్టి కంటి అద్దాలను సిబ్బంది ప్రతీ ఒక్కరు తప్పక దరించి చక్కగ సద్వినియోగం పరుచుకోగలరని, వీటి వలన దుమ్ము, దుల్లి కంటికి ఎలాంటి ప్రమాదం కలుగదని, మరియు సిబ్బంది ఎప్పటికప్పుడు మంచినీటి బాటిల్స్ ఉపయో గించుకోవాలని, సిబ్బంది ప్రతీఒక్కరు ప్రజలతో మర్యాదతో వ్యవహరించాలని, సిబ్బందికి ఇంకా ఎలాంటి అవసరాలు అవసరాలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు. ఈ కార్యాక్రమంలో ట్రాఫిక్ ఎ.సి.పి నారాయణ , CI ప్రసాద్, రవీంద్ర ఫార్మసి అధ్యక్షులు మధు సుధన్, జనరల్ సెక్రటరీ సుధాకర్, ట్రేజరర్ శ్రీ సాయిలు మరియు ట్రాఫిక్ SI లు, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# అధికారిక లంచానాలతో కానిస్టేబుల్ వడ్ల రవి కుమార్ అంత్యక్రియలు జిల్లా ఎస్పీ

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

విధి నిర్వహణలో ఉన్న గాంధారి పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ వడ్ల రవి కుమార్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం బాధాకరం కానిస్టేబుల్ వడ్ల రవి కుమార్ ను కోల్పోవడం పోలీసు శాఖ కు తీరని లోటుఅని విధి నిర్వహణలో రోడ్డు ప్రమాదంలో మరణించిన కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి మార్చురి లో ఉన్న కానిస్టేబుల్ వడ్ల రవి కుమార్ మృతదేహాన్ని సందర్శించి తీవ్ర దిగ్ర్భాంతి, సంతాపం వ్యక్తం చేసిన జిల్లా ఎస్పి రాజేష్ చంద్ర, కానిస్టేబుల్ రవికుమార్ కుటుంబ సభ్యు లను పరామర్శించి, వారికి ప్రగాఢ సాను భూతి తెలియజేసి ఎల్లప్పుడూ పోలీసు వ్యవస్థ మీ కుటు ంబానికి అండగా ఉంటుందని తెలియజే శారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన కానిస్టేబుల్ రవికుమార్ కు పోలీసు లాంఛనాల తో అంత్యక్రియలు నిర్వహించినట్లు వారు తెలిపారు. గాంధారి పోలీసులు కేసు నమోదు చేసి ప్రమాదనికి గల పూర్తి కారణాలు తెలుసుకోవడం జరుగుతుంది. వడ్ల రవికుమార్ , పోలీస్ కానిస్టేబుల్ (2007 బ్యాచ్), వయస్సు 37 సంవత్సరాలు, పోలీస్ స్టేషన్ గాంధారి, ప్రస్తుత నివాసం దేవుని పల్లి, కామారెడ్డిఈరోజు ఉదయం తెల్లవారుజామున అందాజ 2.50 గంటల సమయమున కానిస్టేబుల్ రవి, సుభాష్ లు బ్లూ కోర్ట్ చేస్తున్నారు. డ్యూటీ లో భాగంగా ఈ సమయం నందు గాంధారిలో గల శ్రీ బాలాజీ



కిరాణం అండ్ జనరల్ స్టోర్స్ ముందర వారి ద్విచక్ర వాహనాన్ని రోడ్డు ప్రక్కన ఆపి చుట్టూ ప్రక్కల గమనిస్తున్న సమయంలో అదే సమయంలో కామారెడ్డి నుండి బాన్సువాడ వైపు వస్తున్న కారు నెంబర్ TS 09 E 9495 అట్టి వాహనాన్ని సోనూగురి సన్నిత్ అతివేగంగా, ఆజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా నడిపి రవికుమార్ మరియు సుభాష్ ని బైక్ తో సహా ఢీకొట్టగా వడ్ల రవికుమార్ కానిస్టేబుల్ రవికుమార్ కొంత దూరం గాలిలో ఎగిరిపడి అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. సుభాష్ కు బలమైన గాయాలు కావడం వల్ల మెరుగైన చికిత్స కోసం కామారెడ్డి హాస్పిటల్ కి తరలించారు. విధి నిర్వహణ గాంధారి పోలీస్ స్టేషన్ చెందిన వడ్ల రవికుమార్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు అని తెలుసుకున్న జిల్లా ఎస్పీ వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి ప్రమాదానికి గల కారణాలు అక్కడున్న అధికారులను అడిగి తెలుసుకున్నారు. కానిస్టేబుల్ వడ్ల రవికుమార్ కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి, విధి నిర్వహణలో ఉండి రోడ్డు ప్రమాదంలో మరణించినందుకు తీవ్ర సంతాపం వ్యక్తం చేసి పోలీస్ శాఖ తరపున రావలసిన అన్ని బెనిఫిట్స్ త్వరలోనే కుటుంబ సభ్యులకు అందజేస్తామని ఎస్పీ తెలిపారు. మృతుడు రవికుమార్ కానిస్టేబుల్ క్రమశిక్షణతో డ్యూటీ చేసి తన సర్వీస్ లో అవార్డులు రివార్డులు పొంది పోలీస్ శాఖ కు మంచి పేరు తెచ్చారని తెలిపారు. కానిస్టేబుల్ కుటుంబానికి జిల్లా పోలీస్ శాఖ ఎప్పుడు అండగా ఉంటుందని ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు. కానిస్టేబుల్ అంత్యక్రి యలు పోలీసు లాంఛనాలతో నిర్వహించడం జరిగింది. కానిస్టేబుల్ రవి అంతిమయాత్రలో ఎల్లారెడ్డి డిఎస్పి ఎస్ శ్రీనివాస్ రావు, సదాశివ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్ గాంధా రి ఎస్సై ఆంజనేయులు, 2007 బ్యాచ్ కానిస్టే బుళ్లు, జిల్లా పోలీస్ సిబ్బంది, కుటుంబ సభ్యు లు, గాంధారి మండల ప్రజలు పాల్గొన్నారు. ఎస్పీ ఆదేశానుసారం ఆర్ఐ నవీన్ కుమార్ అంత్యక్రియల నిమిత్తం పోలిస్ శాఖ తరపున ? 30 వేల రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఎస్పీ వెంట ఎల్లారెడ్డి డి.ఎస్.పి శ్రీనివాసరావు, సదాశివ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ తిరుపయ్య, టౌన్ ఎస్హెచ్ఓ చంద్రశేఖర్ రెడ్డి, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ మురళి, ఆర్ ఐ నవీన్ కుమార్ గాంధారి ఎస్సై ఆంజనేయులు మరియు సిబ్బంది తదితరులు ఉన్నారు.

# నేటి నుంచి పదవ తరగతి పరీక్షలు

## అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. - ఎంఈఓ సక్కి అశోక్..

**సూర్య- నవీపేట్**



నేటి నుంచి నిర్వహించే పదవ తరగతి పరీక్షలకు విద్యాశాఖ కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్లు ఎంఈఓ సక్కి అశోక్ తెలిపారు.. ఆయన మాట్లాడుతూ..మండలంలో మొత్తం 5 పదవ తరగతి పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశా మన్నారు. ప్రభుత్వ బాలురు ఉన్నత పాఠశా ల150, మోడల్ పాఠశాల లో రెండు సెంటర్లు (A 150, B 153), ప్రభుత్వ ఉన్నత పాఠశాల జన్నేపల్లి 103, మండల ప్రజా పరిషత్ పాఠశాల నాళేశ్వర్ 70 మంది చొప్పున మొత్తం 626 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు తెలిపారు. నేటి నుండి ఉదయం 9:30 నుండి 12:30 వరకు వచ్చే నెల 4వ తేదీ వరకు పరీక్షలు నిర్వహిస్తామని. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఉదయం 9 గంటలకు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలన్నారు. ఇన్విజిలేటర్స్ 37, సిఎస్డిఓ లు 10 మొత్తం 47 మంది పర్యవేక్షణలో పరీక్షలు పకడ్బందీగా నిర్వహించబడతాయని. పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 100 మీటర్ల పరిధి వరకు 144 సెక్షన్ విధించబడుతుందని. ప్రతి పరీక్ష కేంద్రంలో ఏఎన్ఎం అందుబాటులో ఉంటారని, పరీక్ష కేంద్రం వరకు ప్రత్యేక ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేశామని, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలవకుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసుకోవాలని ఆల్ ది బెస్ట్ తెలిపారు.

## కల్యాణలక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కుల అమౌంటు మొత్తాన్ని పెంచడంతో పాటు తులం బంగారం కూడా ఇవ్వాలి -అర్బన్ ఎమ్మెల్యే

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**




రాజీవ్ గాంధీ ఆడిటోరియం లో ఏర్పాటు చేసిన కల్యాణలక్ష్మి & షాదిముభారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా లిఅర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనా రాయణ గుప్తా పాల్గొన దం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆడబిడ్డ పెళ్లి భారం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం కింద లక్షనూటపాదహారు రూపాలు అందించడం సంతోషంగా ఉందని అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం కల్యాణలక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కుల అమౌంట్ మొత్తాన్ని పెంచడంతో పాటు ఇచ్చిన హామీ మేరకు తులం బంగారం కూడా ఇవ్వాలని సంవత్సరం కాలం గడుస్తున్నా తులం బంగారానికి మోక్షం కలుగలేదని ఏద్దేవా చేసారు. చెక్కుల జారీ విషయంలో కూడా జాప్యం జరుగుతుందని మిత్తికి తెచ్చిన డబ్బులకు సగం వడ్డీయే అయితే ప్రయోజనం ఉండదు అని అప్పై చేసుకున్న రెండు నెలల కాలవ్యవధిలో చెక్కులు విడుదల చేయాలనీ ప్రభుత్వానికి అసెంబ్లీలో విజ్ఞప్తి చేస్తన్నారు. అనంతరం సౌత్, నార్త్ జోన్లకు చెందిన 565 మంది లబ్దిదారులకు 5,65,65,540/- (అక్షరాలా ఐదు కోట్ల అరవై ఐదు లక్షల అరవై ఐదు వేల ఐదు వందల నలపై రూపాయలు) విలువ గల చెక్కులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ తాజా మాజీ కార్పొరేటర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బ్రమ్మోత్సవాలకు ముస్తాబైనా - ఇందూరు తిరుమల

**సూర్య - మోపాల్**



నిజామాబాద్ జిల్లా మోపాల్ మండల్, నర్సింగ్ పల్లిలో కొలువైన ఇందూర్ తిరుమలలో భ్రమ్మోత్సవా లను వైభావంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేశారు. ఈ నెల మార్చ్ 20, నుండి 26, వరకు త్రిదండి రామానుజ చిన్న జీయర్ స్వామి సూచనలతో నావనాథ రామానుజ స్వామి, గంగోత్రి ఆచార్య రామానుజ స్వామి, పర్యవేక్షణ లో ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మ కర్తలు నర్సిమ్మారెడ్డి, దిల్ రాజ్, తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు.

**- ఉత్సావల్లో భాగంగా**

**కార్యక్రమాలు** :

ఈ నెల 20సాయంత్రం బ్రమ్మోత్సవాలకు అంకురార్పణ చేస్తారు.
21న, ఉదయం ద్వాజ రోహణం, గరుడ ప్రసాదం, యాగశాలలో అగ్ని ప్రతిష్ఠ, సాయంత్రం శేషా వాహన సేవ నిర్వహిస్తారు.
22న, ఉదయం సూర్య ప్రభ వాహన సేవ, సాయంత్రం చంద్రప్రభ వాహన సేవ, గజ వాహన సేవ, ఎదురుకొలు. 23న, శ్రీవారికళ్యాణం వైభావంగా నిర్వహిస్తారు. సాయంత్రం స్వామి వారి రాథోత్సవం ఉంటుంది.
24న, నిత్య పూర్ణ వృతి. అశ్వ వహనసేవ, దిపోత్సవం.
25న, మహా పూర్ణహుతి, శ్రీ చక్ర స్నానం, సాయంత్రం హంస వాహన సేవ, పుష్ప యాగం నిర్వహిస్తారు. 26న,స్వామి వారి ఉత్సవానంతర స్థాపన, విశేష పూర్ణభిషేకం ఉంటాయి.

# అసెంబ్లీలో మాదిగ రిజర్వేషన్ పై చర్చించినందుకు మోడీ రేవంత్ రెడ్డికి పాలాభిషేకం

**సూర్య కామారెడ్డి**



మాదిగ రాజకీయ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, సీఎం రేవంత్ రెడ్డి, మందకృష్ణ మాదిగ, బి. ఎన్ రమేష్ కుమార్ చిత్రపటా లకు పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాదిగ రాజకీయ పోరాట సమితి జిల్లా అధ్యక్షులు చిట్యాల సాయన్న, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్ భాగయ్య మాట్లాడుతూ మాదిగ రాజకీయ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ వ్యవస్థా పకులు బి.ఎన్ రమేష్ కుమార్ ఆదేశాల మేరకు కామారెడ్డి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు ఎస్సీ వర్గీకరణ చేసినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, సీఎం రేవంత్ రెడ్డి, బి ఎన్ రమేష్, పద్మశ్రీ మందకృష్ణ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి సీట్లు పంచుకొని సంబరాలు చేసుకోవడం జరిగిందని జరిగిందని తెలిపారు. గత 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాట ఫలితంగా ఎస్సీ వర్గీకరణ చేయడం జరిగిందని, ఎస్సీ వర్గీకరణ కొరకు భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఎస్సీ వర్గీకరణ అమలు చేసినందుకు తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డికి, దామోదర నరసింహా ఎస్సీ వర్గీకరణ కొరకు పోరాటాలు చేసిన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ, బి ఎన్ రమేష్ గార్లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఈర్రోళ్ల బాలరాజు, కొత్తూరి గంగయ్య, శేఖర్, అశోక్,చంటి,మహేష్, కార్యకర్త నాయకులు పాల్గొన్నారు.

# ఇద్దరూ యూట్యూబ్ విలేకరులపై కేసు నమోదు

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రానికి చెందిన లింగాల నవీన్ గౌడ్, అర్జున్ అనే వ్యక్తులు ఇందూర్ వార్తాపత్రిక, యూట్యూబ్ మీడియా పేరుతో మండల కేంద్రంలోని శ్రీ సిద్ధిరామేశ్వర మోటార్స్ షాపులోకి అక్రమంగా ప్రవేశించి షాపు యజమానిని, మరియు అందులో పని చేస్తున్నటువంటి గడ్డం శ్రీలతని డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేసి వారిని భయభ్రాంతులకు గురి చేసినారని, గతంలో కూడాపై వ్యక్తులు తమకు డబ్బులు ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారని, డబ్బులు ఇవ్వకుంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని పలుమార్లు బెదిరించడంతో బాధితులు గురువారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు. ఈ మేరకు ఇద్దరిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు

# ఆర్టీసీ ద్వారా మీ ఇంటివద్దకే.. రామయ్య అక్షింతలు

**సూర్య, నాగిరెడ్డిపేట్**

శ్రీరామ నవమి సందర్భంగా భద్రాద్రి శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి కళ్యాణ తలంబ్రాలు మీ ఇంటి వద్దనే అందుకునే అరుదైన అవకాశం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆర్టీసీ కార్గో కల్పిస్తుంది. ఆర్టీసీ కార్గో ప్రజల కు కల్పిస్తున్న సేవలలో భాగంగా భద్రాది రామయ్య వారి తలంబ్రాలు కేవలం 151 రూపాయలకే మీ






ఇంటికి వచ్చే ఏర్పాటు చేసింది అత్యంత వైభవంగా జరిగే సీతారామ కళ్యాణం కోసం ఉపయోగించే కోటి తలంబ్రాలు పాటు రెండు ముత్యాలు కూడా ఉంటాయని ఆర్టీసీ కార్గో సంస్థ తెలిపింది. తలంబ్రాలు, వాటి ద్వారా స్వామివారి దీవెనలు అందించనుంది. ఈ తలంబ్రాలను తలంబ్రాలను వివాహ వేడుకలలో వాడే అక్షింతలు కలుపుకొని పిల్లల పుట్టిన రోజు సందర్భంగా వాడే అక్షంతలు కలుపుకొని సీతారాముని దీవెన పొందవచ్చు. అలాగే అందులో వచ్చే ముత్యాలను మంగళసూత్రంలో అల్లుకొని వేసుకోవచ్చు ఇది ఎంతో శుభప్రదం. ఇంట్లో సుఖశాంతాలు నిండాలంటే వీటిని బీరువాలో దాచి పెట్టుకోవచ్చు, తలంబ్రాలు బుకింగ్ చేసుకోవడానికి గోపాల్ పేట్ కార్గో నెంబర్ 9705108512 నెంబర్ను సంప్రదించాలని కార్గో సంస్థ ప్రతినిధి కోరారు.

### అగ్రవర్ణ పెద కుటుంబాల నిరుద్యోగ యువతకు

# రాజీవ్ యువ వికాస్ పథకాన్ని వర్తింప చేయలి కర్ణాకర్ రెడ్డి డిమాండ్

### తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ నిరుద్యోగ యువత కోసం

### రాజీవ్ యువ వికాస్ పథకాన్ని తీసుకురావడానికి స్వాగతిస్తున్నాం - నల్లవెల్లి కరుణాకర్ రెడ్డి

**సూర్య కామారెడ్డి 24**

రెడ్డి ఐక్యవేదిక స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాడానికి తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాస్ పథకాన్ని అగ్రావర్ణ కులాల్లోని పేద నిరుద్యోగ యువతకు అవకాశం కల్పించాలని రెడ్డి సంఘాల ఐక్య వేదిక. అద్వర్యం లో జిల్లా. అదనపు కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.
స్వాతంత్రం వచ్చిన నుండి ఇప్పటివరకు కూడా భారత రాజ్యాంగం అందించినటువంటి రిజర్వేషన్లు పొందలేక ప్రభుత్వ ఉద్యోగాలు ప్రభుత్వ సంక్షేమ పథకాలు లేక ఎన్నో అగ్రవర్ణ కుటుంబాలు ఈరోజు రోడ్డున పడ్డ పరిస్థితులు ఎన్నో ఉన్నాయి. ప్రభుత్వాలు మారిన తెలంగాణ రాష్ట్రంలోని అగ్రవర్ణాల పేదల బతుకులు మారటం లేదు. పిల్లల భవిష్యత్తు దృశ ఉన్న ఆస్తులు భూములు అమ్ముకొని వారు చదువులకు



వారి పెళ్లిలకు వారి పోషణకి పెట్టడం జరిగింది అయినా కూడా ఈ ప్రభుత్వాలు అగ్రవర్ణాల పేరుతో ఉన్న మాలోని పేద కుటుంబాల్ని ఏ విధంగా కూడా ఆర్థికంగా గాని ఉద్యోగ పరంగా గాని సంక్షేమ పథకాల ద్వారా గాని ఆదుకున్న దాఖలు ఇప్పటివరకు లేవు. పార్టీలు మారిన ప్రభుత్వాలు మారిన మా అగ్రవర్ణ పేదల బతుకులు మారలేదు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అధికారంలో ఉన్న ప్రభుత్వమైన ఇప్పుడైనా మాలోని పేదలను గుర్తించి మా కష్టసుఖాలను గుర్తించి, పేదరికనికి కులంతో సంబంధం లేకుండా మా పేద బిడ్డల కోసం ఈ సంక్షేమ పథకంతో పాటు భవిష్యత్తులో వచ్చే సంక్షేమ పథకాల్లో తప్పకుండా మాకు అవకాశం కల్పించాలని ప్రభుత్వ పెద్దలు గౌరవ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారికి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ శాఖల ప్రభుత్వ ప్రధాన సలహాదారులు పెద్దలు మహమ్మద్ అలీ షబ్బీర్ గారికి మరియు రాష్ట్ర మంత్రివర్గానికి ఈ సందర్భంగా విజ్ఞాప్తి చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో రెడ్డి ఐక్యవేదిక స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లవెల్లి కరుణాకర్ రెడ్డి, రెడ్డి ఐక్యవేదిక కోర్ కమిటీ చైర్మన్ నాగిర్తి రెడ్డి, రెడ్డి ఐక్యవేదిక జిల్లా నాయకులు రాజారెడ్డి మోహన్ రెడ్డి నర్సారెడ్డి రవీందర్ రెడ్డి సతీష్ రెడ్డి బుచ్చిరెడ్డి నారాయణరెడ్డి సుధాకర్ రెడ్డి కిషన్ రెడ్డి నరేందర్ రెడ్డి మల్లారెడ్డి మాణిక్ రెడ్డి నారాయణరెడ్డి సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వసూళ్లకు పాల్పడిన వ్యక్తిపై కేసు, రిమాండ్ కు తరలింపు

**సూర్య రెంజల్**



అక్రమ వసుళ్ళకు పాల్పడిన వ్యక్తిపై కేసు నమోదు చేసి, రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై ఈ సాయన్న తెలిపారు. ఆయన కథనం ప్రకారం వివరాలలోకి వెళితే రెంజల్ మండలంలోని కందకుర్తి చెక్ పోస్ట్ సమీపంలో కందకుర్తి గ్రామానికి చెందిన తానాజీ సతీష్ అనే వ్యక్తి అక్రమంగా వసూళ్లకు పాల్పడినట్లు ఎస్సై తెలిపారు. ఈనెల 17వ తేదీన నిజామాబాద్ నుండి ధర్మ బాద్ కు ఎస్.కె రఫీక్ అనే వ్యాపారి నూకలను తరలిస్తున్న సమయంలో రాత్రి 9 గంటల ప్రాంతంలో చెక్ పోస్ట్ వద్ద తానాజీ సతీష్ చట్టం న్యూస్ ఛానల్లో పనిచేస్తున్న వ్యక్తి ఆటోను ఆపి, టాస్క్ ఫోర్స్ పోలీసులమని చెప్పి డబ్బులు ఇవ్వాలని బెదిరించినట్లు ఫిర్యాదుదారుడు పేర్కొన్నారని, వెంటనే 3000 వేల రూపాయలను ఫోన్ పే చేశానని, ఇప్పటినుండి ప్రతి నెల 5000 రూపాయలు ఇవ్వాలని బెదిరించాడని ఫిర్యాదుదారుడు పేర్కొన్నట్లు ఎస్సై తెలిపారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని, అరెస్టు చేసి, రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

## జిల్లా జడ్జిని కలిసిన నిజమాబాద్ పోలీస్ కమిషనర్.

**సూర్య - మోపాల్**



నిజామాబాద్ జిల్లా కోర్టు కార్యాలయంలో,జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాలను గురువారం మర్యాదపూర్వకంగా కలసిన నిజామాబాద్ పోలీస్ కమిషనర్. సాయి చైతన్య, అనంతరం పువ్వుల మొక్కను జిల్లా జడ్జి గారికి, అందజేశారు. ఈ సందర్బంగా జిల్లా జడ్జి పోలీస్ కమిషనర్ ను స్వాగతిస్తూ అభినందించారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలి

**- ఎంపిఓ మలహరి**

**సూర్య,లింగంపేట్**



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలని ఎంపిఓ మలహరి గృహ నిర్మాణ లబ్ధిదారులకు సూచించారు. ఆయన గురువారం మండలంలోని ఎల్లారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండ్లను నాణ్యతతో నిర్మాణం చేపట్టాలని సూచించారు. ఇంటి నిర్మాణం డబ్బులు స్టేజీల ప్రకారం తమ ఖాతాలో జమ అవుతుయని తెలిపారు. అనంతరం మండలంలోని బోనాల్, బాయణపల్లి,బాణాపూర్,కొర్పల్,గ్రామాల్లో నర్సరీలను పరిశీలించారు. ఎండవేడికి మొక్కలకు రెండు పూటల నీళ్లు పెట్టి మొక్కలు ఎదుగుదల అయ్యేవిధంగా చూడాలన్నారు. గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని పంచాయతీ కార్యదర్శిలకు సూచించారు. బానాపూర్ జిపిని సందర్శించి పలు రికార్డులు పరిశీలించారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం లేకుండా చూడాలన్నారు. వీరి వెంట ఎల్లారం పంచాయతీ కార్యదర్శి యాసుబ్,వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు,నర్సరీ నిర్వాహకులు ఉన్నారు.

## పోచారం లో ఉచిత వైద్య శిబిరం

**- ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో**

**సూర్య, నాగిరెడ్డిపేట్,**



మండలంలోని పోచారం గ్రామంలో తెలంగాణ ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం గురువారం నిర్వహించారు. వయ్యారి భామ నిర్మూలన పై అవగాహన కల్పించారు. వయ్యారి భామ నిర్మూల కార్యక్రమంలో భాగంగా గ్రామ ప్రజల్లో పార్థినీయం వల్ల కలిగే దుష్పరినామాలపై అవగాహన కల్పిస్తూ అనేక విధానాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఎన్ఎస్ఎస్ అధికారులు,వాలెంటర్లు కలిసి వయ్యారి భామలను తొలగించి పరిసరాలు పరిశుభ్రపరచారు. తదుపరి నంతరం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఇందులో భాగంగా స్థానిక డాక్టర్ సృజన్ కుమార్ ఆధ్వర్యంలో ఎం.ఎల్. హెచ్.పి డాక్టర్ అజయ్, దేవదాస్,రాసి,ఏఎన్ఎం,ఆశా వర్కర్లు గ్రామస్తుల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. ముఖ్యంగా వృద్ధులు,మహిళలు,పిల్లలకు ప్రత్యేక శ్రద్ధ చూపించడం జరిగింది. ఈ శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించిన వైద్య బృందానికి,ఎన్ఎస్ఎస్ అధికారులకు,వాలంటీర్లకు గ్రామ మాజీ సర్పంచ్ విజిత శ్రీనివాస్ రెడ్డి,గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ విజిత శ్రీనివాస్ రెడ్డి, గ్రామ కార్యదర్శి తిరుపతి, ఎన్ఎస్ఎస్ అధికారులు రజిత,రమ్య, విట్టల్,పరశురాం,వాలెంటర్లు పాల్గొన్నారు

## ఇంటర్ పరీక్ష కేంద్రాల వద్ద డిగ్రీ అధ్యాపకుల విస్తృత ప్రచారం

**సూర్య బిచ్కుంద**



ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) బిచ్కుంద ప్రిన్సిపల్ కె అశోక్ సూచన మేరకు కళాశాలలో అడ్మిషన్లు పెంపే లక్ష్యంగా అధ్యాపక బృందం ఇంటర్ పరీక్ష కేంద్రాల వద్ద అడ్మిషన్ల కై ప్రచారం నిర్వహిం చారు. రండి.. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరండి.. అంటూ పరీక్ష కేంద్ర ల వద్ద ప్రచార కరపత్రాలతో ప్రచారం చేశారు. బిచ్కుంద, మద్నూర్, జుక్కల్, పిట్లం బీర్కూర్, మేనుర్ ,కంగ్టి, కేంద్రాల వద్ద ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు కళాశాలలోనీ గ్రూపుల వివరాలు, ఎన్ఎస్ఎస్ సర్వీసులతో పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు ఉపకార వేతన అవకాశాలు ఉన్నాయని విద్యార్థులకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని విద్యార్థులకు విపులంగా వివరించారు.

## ఎండలకు కూలీలు జాగ్రత్తలు తీసుకోవాలి

**-లింగంపేట్ ఎంపీడీవో నరేష్**

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని బానాపూర్ తండాలో గురువారం ఎంపీడీవో నరేష్ ఉపాధి పనులను పరిశీలించారు. తండా పరిసర ప్రాంతంలో ఉన్న లింగం చెరువు లో ఉపాధి హామీ కూలీలు చేపడుతున్న ఫిష్ పండ్ పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొలతల ప్రకారంగా కూలీలకు డబ్బులు చెల్లించాలన్నారు. కూలీల శాతం పెంచి వారికి పనులు చూపించాలని క్షేత్ర సహాయకునికి సూచించారు. కూలీల హాజరు రిజిస్టర్ పరిశీలించారు. కూలీలు ఎండల తీవ్రతకు జాగ్రత్తపడాలని ఉదయం పూటనే పనులకు వచ్చి ఎండ కాకముందే ఇంటికి వెళ్ళాలని అన్నారు. వీరి వెంట ఏపీవో నరేందర్,ఇన్చార్జి ఈసీ ముస్త్యాల పెద్ది రాజు,టెక్నికల్ అసిస్టెంట్లు అమరేందర్,వినోద్, గణేష్,పంచాయతీ కార్యదర్శి ఫరీదా బేగం, ఉపాధిహామీ క్షేత్ర సహాయకుడు సాయిలు కూలీలు పాల్గొన్నారు.

## పీజీ మొదటి సెమిస్టర్ ఫలితాల విడుదలలి

**సూర్య కామారెడ్డి**



ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్, కామారెడ్డి కళాశాల లో ఫిబ్రవరి నెల లో జరిగిన పీజీ ప్రథమ సంవత్సర (రెగ్యులర్) ఫలితాల ను తెలంగాణ యూనివర్సిటీ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ ప్రో. కె.సంపత్ కుమార్ మరియు కళాశాల ప్రిన్సిపాల్ కె. విజయ్ కుమార్ గారు సంయుక్తం గా విడుదల చేశారు. ఈ పరీక్షలలో విద్యార్థులు 75 శాతం ఉత్తీర్ణత సాధించారని కళాశాల కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డా. కె.కిష్టయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో TU అడిషనల్ కంట్రోలర్ డా. సంపత్ మరియు కళాశాల పరీక్షల అదనపు నియంత్రణ అధికారులు రాములు, రాజేందర్ లు పాల్గొన్నారు.

# బిచ్కుంద పోలీస్ స్టేషన్ లో చిన్నారుల సందడి

## - బిచ్కుంద పోలీస్ స్టేషన్లో చిల్డ్రన్ పార్క్ -జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర అదేశం మేరకు

**సూర్య బిచ్కుంద**

ఈ పిల్లలంతా ఆడుకుంటుంది ఎక్కడో మున్సిపాలిటీ పార్కులో కాదు.. స్వయానా పోలీస్ స్టేషన్ ఆవరణలో, ఇదేంటి పోలీస్ స్టేషన్ ఆవరణలో పిల్లల పార్కు ఉందని అంటున్నారు అని మీరు కొద్దిగా ఆలోచిస్తారు కదా.. ఇది వాస్తవం. ఎందుకంటే ఇప్పటికే ఒంటిపూట బడులు ప్రారంభమయ్యాయి, మరి కొద్ది రోజుల్లో ఎండల తీవ్రత పెరిగే అవకాశాలు ఉన్నాయి. తమ పిల్లలకు ఇంట్లో నుంచి వెళ్లొద్దు అంటే కూడా కాదు .అంటూ బయటకు వెళ్లి వడదెబ్బ బారిన పడే అవకాశాలు ఉన్నాయి.. వీటిని అన్నిటిని ఆలోచించారు మన జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర. ఇంకేముంది పోలీస్ స్టేషన్లో ఆవరణలో ఉన్న చెత్తాచెదారం అంతా తొలగించి శుభ్రపరిచారు. చిన్నారులు ఆడుకోవడానికి కావలసిన ఆట సామాగ్రి ఏర్పాటు చేశారు. ఇంకేముంది పాఠశాల వదలడం ఇంట్లో పుస్తకాలు పడేయడం, హాయిగా పిల్లలందరూ కలిసి వచ్చి పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన క్రీడా సామాగ్రితో ఆటలాడుతూ ఆనందోత్సవాల్లో మునిగిపోతున్నారు. ఇది ఎక్కడ కాదు కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఆవరణలో ఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశం మేరకు స్థానిక సీఐ జగడం నరేష్, ఎస్సై మోహన్ రెడ్డి కలిసి అందమైన చిన్నారుల పార్క్



ఏర్పాటు చేశారు. అది పోలీస్ స్టేషన్ అని చెప్తే ఎవరూ నమ్మరు. అది ఒక చిన్నారుల పార్కుగా కనిపిస్తుంది. మధ్యాహ్నం నుంచి సాయంత్రం 6 గంటల వరకు పిల్లలు ఈ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన పిల్లల పార్కులో సందడే ..సందడి. వీరికి కావలసిన మంచినీటి అంతేకాకుండా చిన్నారులకు బిస్కెట్లు అందజేస్తున్నారు స్థానిక సిఐఎస్ఐలు. అంతేకాకుండా పోలీస్ స్టేషన్ ముందు ఉన్న మురికి కాలువలు శుభ్రపరచారు. ఇంతకుముందు బిచ్కుంద పోలీస్ స్టేషన్ క వెళ్లాలంటే మురికి కంపు వచ్చేది. అలాంటిది ఒకేసారి పోలీసులు తలుచుకుంటే లాటి దెబ్బలకు తక్కువ అనుకుంటే సాధ్యం కానీ పని లేదు అని నిరూపించుకున్నారు బిచ్కుంద పోలీస్ శాఖ. ఆచరణలో పెట్టారు ప్రస్తుతం బిచ్కుంద పోలీస్ స్టేషన్ పిల్లల పార్కుగా మారిపోయింది. ఇంకేముంది మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు పోలీస్ స్టేషన్ వదలకుండా పిల్లల పార్కులు ఆటలాడుతూ ఆనందంగా గడుపుతున్నారు బిచ్కుంద పట్టణ వాసుల చిన్నారులు. ఆలోచిస్తే ఏదైనా చేయవచ్చు అని నిరూపించారు బిచ్కుంద పోలీస్ శాఖ. ఎప్పుడు పోలీస్ కేసులతో సందడిగా ఉండే బిచ్కుంద పోలీస్ స్టేషన్ సీఐ జగడం నరేష్, ఎస్సై మోహన్ రెడ్డి కృషి ఫలితంగా పోలీస్ స్టేషన్ ఆవరణలోనే చిల్డ్రన్ పార్క్ ఏర్పాటు చేశారంటే ఎంతో గర్వించదగ్గ విషయం. ఎందుకంటే వేసవి కాలంలో చిన్నారులు ఎండలో తిరగడం, ప్రమాదాల గురికావడం వల్ల కొన్ని కుటుంబాలు బాధపడుతుంటాయి. అలా కాకుండా చిన్నారులందరూ ఒక దగ్గర వచ్చి చల్లటి నీడలో ఆడుకుంటూ, పాడుకుంటూ బిచ్కుంద చిల్డ్రన్ పార్క్ లో సందడి గా మారిపోయింది.. శభాష్ సిఐ జగడం నరేష్ గారు, ఎస్సై మోహన్ రెడ్డి గారు మీ ఆలోచన అదిరింది.



**- పిల్లలు వడదెబ్బ బారిన పడకుండా..**

**సిఐ జగడం నరేష్**

ప్రస్తుతం ఎండలు దంచి కొడుతున్నాయి.. పాఠశాలలకు ఒంటిపూట బడులు ప్రారంభమయ్యాయి. మరి కొన్ని రోజుల్లో పాఠశాలలకు వేసవి సెలవులు ప్రారంభం కానున్నాయి. సెలవులు వచ్చిందంటే పిల్లలు ఇంట్లో ఉంటే చెప్పు, ఉదయం లేచి నుంచి సాయంత్రం వరకు ఎండలో తిరుగుతూ వడదెబ్బ బారిన పడుతున్నారు. దీనిని దిష్టి పెట్టుకొని పోలీస్ స్టేషన్లో జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశం మేరకు చిల్డ్రన్ పార్క్ ఏర్పాటు చేయడం జరిగిందని బిచ్కుంద సీఐ జగన్ నరేష్ మన దినపత్రిక రాష్ట్ర ప్రతినిధితో వెల్లడించారు. మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు చిన్నారులు వచ్చి ఈ చిల్డ్రన్ పార్కులో ఆడుతూ పాడుతూ కాలం గడుపుతున్నారు. చిల్డ్రన్ పార్కులో పిల్లల సందడి మొదలైంది. ఇది పోలీస్ స్టేషన్ కాదు ఇది ఒక చిల్డ్రన్ గార్డెన్ అంటూ సిఐ జగడం నరేష్ వ్యాఖ్యానించారు. చిన్నారులు అందరూ వచ్చి చల్లటి నీడలో ఏర్పాటుచేసిన చిల్డ్రన్ పార్కులో వచ్చి ఆడుకోవాలంటూ సిఐ జగడం నరేష్ కోరారు.

## ఘనంగా ఎమ్మెల్యే పైడి జన్మదిన వేడుకలు

**సూర్య మాక్లూర్**



మండలంలోని బోర్గం (కే) గ్రామంలో ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డీ జన్మదిన వేడుకలను మట్ట చరణ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ముందుగా గ్రామంలో గల అభయాంజనేయ స్వామి ఆలయంలో పూజ,అర్చన కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరిపారు.అలాగే గ్రామంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు.సుమారు 50 మంది యువకులు రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు.ఇట్టి కార్యక్రమాలలో పాల్గొన ప్రతి ఒక్కరికి మట్ట చరణ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనాథ్, ప్రశాంత్, నవీన్, శ్రీకాంత్, రమేష్, రవి,యోగేష్,తదితరులు పాల్గొన్నారు

## తస్మాత్ జాగ్రత్త స్పీడ్ వెళ్లారో జరిమానా విధింపు హెల్మెట్ తప్పనిసరి

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి పట్టణంలో రోజురోజుకు పెరుగుతున్న ప్రమాదాల నివారణకు జిల్లా ఎస్పీ ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమాన్ని చేపట్టారు పట్టణంలో ఎవరైతే స్పీడ్ గా వెళ్తున్నారో వారికి భారీ ఎత్తున జరిమానాలు విధిస్తున్నట్లు అంతేకాకుండా ద్విచక్ర వాహనంపై వెళ్లేవారు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని కారులో వెళ్లేవారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా వేసుకోవాలని లేనియెడల వారికి జరిమానా తప్పనిసరి పరిస్థితి ఏర్పడుతుందని జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కామారెడ్డి పట్టణ పోలీసులు కఠిన నిబంధనలు అమలు చేస్తున్నారు. గురువారం కామారెడ్డి ఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు దేవునిపల్లి పిఎస్ పరిధిలోని టేక్రియాల్ గ్రామ శివారులో స్పెషల్ పార్టీ మరియు దేవునిపల్లి పోలీస్ సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా కాంటాక్ట్ నాన్ కాంటాక్ట్ పెండింగ్ చలాన్స్ క్లియర్ చేయడం జరిగింది. ప్రయాణికులకు ముఖ్య గమనిక టు వీలర్ మీద వెళ్లేవాళ్లు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి కార్లో వెళ్తున్న వాళ్ళు సీట్ బెల్ట్ ధరించాలి అతివేగంగా ప్రయాణించిన స్పీడ్ లేజర్ గన్ ఉంది. అతివేగం ప్రయాణం ప్రమాదకరము కావున తగిన వేగంతోనే ప్రయాణించాలి. అంతే కాకుండా తల్లిదండ్రులు తమ పిల్లలకు మహిళలకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసులు తప్పవని పోలీసులు హెచ్చరిస్తున్నారు ఈ విషయం కుటుంబ సభ్యులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వారు సూచించారు.

## ముగిసిన ఇంటర్ పరీక్షలు ... చివరి రోజు 438 ఆబ్సెంట్

**సూర్య ఇందూర్:**

ఇంటర్మీడియట్ పరీక్షలు గురువారం ముగిశాయని, ఐతే ఒకేషనల్ బ్రిడ్జి కోర్సు పరీక్షలు 22వ తేదిన ముగుస్తాయని జిల్లా ఇంటర్ విద్య అధికారి రవికుమార్ తెలియజేశారు. గురువారం రెండవ సంవత్సరం కెమిస్ట్రీ, కామర్స్ పరీక్ష లు ప్రశాంతంగా జరిగాయని జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపుడి రవికుమార్ తెలియజేశారు. బుధవారంతో మొదటి సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా ముగియగా, గురువారం జరిగిన పరీక్షలో మొత్తం 438 మంది విద్యార్థులు ఆబ్సెంట్ అయ్యారని జిల్లా ఇంటర్ విద్య అధికారి తెలిపారు. జిల్లాలో మొత్తం 15,896 మంది విద్యార్థులకు గాను15,458 విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని తెలియజేశారు. మొత్తం 97.2 శాతం విద్యార్థులు పరీక్షలు రాయగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు నిర్వహించామని తెలియజేశారు.

## ఇద్దరూ యూట్యూబ్ విలేకరులపై కేసు నమోదు

**సూర్య- బిక్కనూర్**

మండల కేంద్రానికి చెందిన లింగాల నవీన్ గౌడ్, అర్జున్ అనే వ్యక్తులు ఇందూర్ వార్తాపత్రిక, యూట్యూబ్ మీడియా పేరుతో మండల కేంద్రంలోని శ్రీ సిద్ధిరామేశ్వర మోటార్స్ షాపులోకి అక్రమంగా ప్రవేశించి షాపు యజమానిని, మరియు అందులో పని చేస్తున్నటువంటి గడ్డం శ్రీలతని డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేసి వారిని భయభ్రాంతులకు గురి చేసినారని, గతంలో కూడాపై వ్యక్తులు తమకు డబ్బులు ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారని, డబ్బులు ఇవ్వకుంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని పలుమార్లు బెదిరించడంతో బాధితులు గురువారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు. ఈ మేరకు ఇద్దరిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు

## ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు కంతి పద్మారావు మాదిగ ను. శాలువాతో సన్మానించిన ఎంఐఎం నాయకులు అబ్దుల్ రజాక్

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి పట్టణ కేంద్రం లో గత 30 సంవత్సరాల నుండి మందకృష్ణ మాదిగ నేతృత్వంలో ఎన్నో పోరాటాలు చేసి ఎస్సీల వర్గీకరణ సాధించినందుకు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కంతి పద్మారావు మాదిగ కు ఎంఐఎం నాయకుడు రజాక్ పూల మాల వేసి శాలువా కప్పి సన్మానం చేసి అభినందనలు తెలిపారు,అనంతరం ఎంఐఎం నాయకుడు అబ్దుల్ రజాక్, మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎప్పుడు ఏ కార్యాచరణ ఇచ్చిన నిరంతరం ఎమ్మార్పీఎస్ లో పని చేస్తూ మాదిగలను ఏకతాటి మీదికి తెచ్చి రాష్ట్రం వచ్చే విధంగా అలుపెరుగని పోరాటాలు నిర్బంధాలు అరెస్టులు అవమానాలు ఎన్ని ఆవంతారాలు వచ్చిన అడుగు వెనకకు వేయకుండా మందకృష్ణ మాదిగ ఏ పిలుపు నిచ్చిన ఆ కార్యక్రమంలో ముందుండి పనిచేసిన వ్యక్తి ఆని అన్నారు అనంతరం కుశల కంటి సాయిలు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ కు అనుబంధ సంఘాలకు కలుపుకొని నిరంతర పోరాటమే తన ఆయుధంగా మలుసుకొని ఎన్నో కార్యక్రమాలు చేశాడని తెలియజేశారు , ఈ కార్యక్రమంలో సంగని పోచయ్య మాదిగ, ప్రభాకర్ మాదిగ,కుశల కంటి సాయిలు మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ - విధులు నిర్వహించాలి

**సూర్య - మోపాల్**



ట్రాఫిక్ సిబ్బంది ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ విధులు నిర్వహించాలని, సీపీ, సాయి చైతన్య సూచించారు. గురువారం రవీంద్ర పార్మసీ ఏజెన్సీ ఆధ్వర్యంలో ట్రాఫిక్ కానిస్టేబుళ్లకు కూలింగ్ గ్లాసెస్, కూలింగ్ స్టోరేజ్ వాటర్, బాటిల్స్ ను క్యాంప్ కార్యాలయములో అందజేశారు.

## విద్యార్థులకు ప్యాడ్ల పంపిణీ

**సూర్య మాక్లూర్**



మండలంలోని గుంజీలి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పిఎంపీ డాక్టర్ వేణు,నవతే నవీన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్యాడ్ల ,పెన్నులు,పెన్సిల్స్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భయపడకుండా పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించాలని కోరారు.మెరుగైన ఫలితాలు సాధిస్తేనే ఉన్నతమైన స్థానంలో చోటు దక్కుతుందని,ప్రతి ఒక్క విద్యార్థి మంచి మార్కులు సాధించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ గంగన్న, ఖలీం, శ్రీనివాస్, నితీష్, రాజశేఖర్, ప్రమోద్, సుకుమార్,సంజయ్,అఖీల్,దత్తు,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మదన్ మోహన్ చొరవతో

**ఐదు లక్షల రూపాయలతో నూతన "సీసీ రోడ్డు ప్రారంభోత్సవం**

**- గ్రామ అధ్యక్షుడు యామ రాజయ్య**

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండలం లోని వెల్లుట్ల గ్రామంలో ఐదు లక్షల విలువగల ఎన్ ఆర్ జి ఎస్ సిసి రోడ్డు. పనులను గురువారం ప్రారంభించారు ఈ సందర్భంగా గ్రామ అధ్యక్షుడు యమా రాజయ్య మాట్లాడుతూ వెల్లుట్ల గ్రామానికి సిసి రోడ్లు మంజూరు చేసిన ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కు గ్రామ ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గంట సాయిలు, కాంగ్రెస్ పార్టీ మండల ఓబీసీ అధ్యక్షుడు కమ్మరి భాస్కర్,గ్రామ ఉపాధ్యక్షుడు ఎండపల్లి రవి, యూత్ అధ్యక్షుడు సైగల స్వామి, వెల్లుట్ల సంతోష్ కుమార్, నర్వ శంకర్, యమా సాయిలు తదితరులు పాల్గొన్నారు.

